పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# భారత్ గ్యాస్ వినియోగ దారులకు ముఖ్య గమనిక



**శ్రీకాళహస్తి , పెన్ పవర్, అక్టోబర్ 12**

శ్రీ కాళహస్తి పట్టణం లోని మొడ్రన్ భారత్ గ్యాస్ వినియోగదారులు అయిన ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ బయోమెట్రిక్ చేసుకోవలసిందిగా శ్రీ కాళహస్తి మొడ్రన్ గ్యాస్ ఏజెన్సీ వారు శనివారం ఓ ప్రకటనలో వినియోగదారులకు సూచించారు. ఒక వేల ఈ కేవైసీ వెయ్యకుండా ఉన్న యడల గ్యాస్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మొడ్రన్ గ్యాస్ ఏజెన్సీ వారు తెలియజేశారు. కావున వినియోగదారులు అందరూ తప్పక ఈ కేవైసీ చేసుకొని సహకారం అందించాలని కోరారు. ఈ కేవైసీ చివరి గడువు ఈ నెల అక్టోబర్ 31, 2025 వరకు మాత్రమే అని తెలిపారు.

# ఆదివారం స్కూల్ నిర్వహణ

## స్కూల్స్ తనిఖీ చేపట్టి విద్యార్థులను బయటికి పంపిస్తున్న ఎంఈఓ.





**కావలి :పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ )అక్టోబర్ 12**

కావలి పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆదివారం తరగతులు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య స్పందించి పట్టణంలోని పలు ప్రైవేట్ స్కూల్స్ ను ఆదివారం తనిఖీ చేశారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న పలు విద్య సంస్థల నుండి విద్యార్థులను బయటికి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా బండి గోవిందయ్య మాట్లాడుతూ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించిన స్కూల్స్ నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా సెలవు దినాల్లో కూడా తనిఖీలు చేపడతామని తెలియజేశారు.

# యువజన అధ్యక్షులను సన్మానించిన ఏర్పేడు మండలం వైస్సార్సీపీ వన్నె కుల క్షత్రియుల నాయకులు



**శ్రీ కాళహస్తి ,పెన్ పవర్ , అక్టోబర్ 12**

వన్నె కుల క్షత్రియ బిసి యువ నాయకులు ఉత్సాహవంతులైన శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన మల్లెం బాకం ముని కృష్ణారెడ్డి, వైయస్సార్సీపి పట్టణ యువత అధ్యక్షులుగా నీయమ్మతులైన శుభ సందర్భంగా ఏర్పేడు మండల.వైఎస్ఆర్సిపి. వన్నె కుల క్షత్రియుల నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డి,మా నాయకుడిని గుర్తించి, మాకు ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం., మేమంతా కలిసికట్టుగా ఉండి పార్టీకి అహర్నిశలు కృషిచేసి వచ్చే ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించి, ఎమ్మెల్యేను చేసుకుంటామని మనవి చేసుకుంటూ మాకు కృషి చేసిన ప్రతి ఒక్క వైఎస్ఆర్ సీపీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో లాయర్ లక్ష్మీపతి రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి ఎక్స్ సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటేష్ రెడ్డి విక్రమ్ తమాల వైసిపి యువ నాయకులు పై మాల మునిశేఖర్ రెడ్డి సరస్వతి కండ్రికి యువ నాయకులు వినోద్ రెడ్డి సరస్వతి కండ్రిగ ఉపేంద్ర తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# శ్రీకాళహస్తి డివిజన్ స్థాయిలో కబడ్డీ పోటీలు

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 12**

శ్రీకాళహస్తిలో స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో అండర్ 14, 17 బాల, బాలికల కబడ్డీ పోటీలను తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ, కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో 11 మండలాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిషితా రెడ్డి, బీజేపీ వైస్ ప్రెసిడెంట్ కోల ఆనంద్ పాల్గొన్నారు.



# టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్లను సందర్శించిన సిపిఎం పార్టీ నాయకులు

**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) అక్టోబర్ 12**

మద్దూరు పాడు వద్ద ఉన్న టిడ్కో అపార్ట్మెంట్ ఇళ్లను ఆదివారం సిపిఎం పార్టీ నాయకులు సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అక్కడ ప్రజలు సిపిఎం నాయకులకు అనేక సమస్యలను వెల్లడించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ముఖ్యంగా కంపోస్టు యార్డులో ఉన్న బయో మైనింగ్ ప్లాస్టిక్ తరహా పొడిని ఇళ్ల చుట్టూ తోలుతున్నారని ఈ పొడి నల్లగా ఉన్నదని దురవాసన వస్తున్నదని అంతేకాకుండా గాజు పెంకులు, ఇనప శీలలు,సిరంజలు రకరకాలు ఉన్నాయని వీటి వలన ఇల్ల చుట్టూ తిరిగే పరిస్థితి లేదని దురావాసనతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్లాస్టిక్ పొడిని ఇక్కడ తోల వద్దని తోలే వారికి చెబుతున్నప్పటికీ వినకుండా తోలుతున్నారని వర్షం పడినప్పుడు ఈ నల్లటి మట్టి రోడ్డుపై చేరి నందున తిరిగేందుకు ఇబ్బందులు ఉన్నాయని ఇళ్ల చుట్టూ ఇలాంటి ప్లాస్టిక్ పొడిని తోలటం ఇదే చూస్తున్నామని ఎప్పుడు చూడలేదని, గ్రావెల్ మట్టి తోలకుండా ఇలాంటి పొడిని తోలి నందున ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్లాస్టిక్ పొడి ఇళ్ల చుట్టూ తోలి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం చాలా అన్యాయమని ఇలాంటి పొడిని ఇళ్ల చుట్టూ తోలడం ఇప్పుడే



చూస్తున్నామని అధికారులు ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ప్రజలను ఇంకా ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని ఇక్కడ ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళతామని ఇక్కడ ప్రజలు కూడా సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా నిలబడి సమస్యలు



పరిష్కరించుకోవాలని సిపిఎం పార్టీ ఎప్పుడు మీకు అండగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి మధుసూదన్ రావు ఎం రమణయ్య మాల కొండయ్య తోపాటు అక్కడ ప్రజలు పాల్గొన్నారు.

# దీపావళి కైనా డిఎ,డిఆర్,పిఆర్సి బకాయిలు మంజూరు చేయాలి




**పలమనేరు,పెన్ పవర్, అక్టోబరు 12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 13లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఆర్థిక సంబంధమైనవేనని,వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు గురురాజా రావు,స్థానిక నియోజకవర్గ నాయకులు గౌస్, ఆర్ముగం, కృష్ణమూర్తి సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఆదివారం పట్టణంలోని ఎన్జిఓ ఆవరణలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు,పెన్షనర్లకు 2018 నుండీ చెల్లించాలసిన డిఎ, డిఆర్,పిఆర్సి బకాయిలు సుమారు 30వేల కోట్ల రూపాయలు పెండింగులో ఉందన్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా గ్రాడ్యుటీ,లీవ్ ఎన్ కాష్మెంట్ చెల్లించకపోవడం దారుణమన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి 16నెలలు కావస్తున్నా ఉద్యోగులకు,పెన్షనర్లకు మంజూరు చేయాలిసిన నాలుగు విడతల డీఏలలో దీపావళి పండుగ కానుకగా కనీసం రెండు డిఎ లు చెల్లించాలన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి ప్రధాన భూమిక పోషించిన ఉద్యోగ,ఉపాధ్యాయ ,కార్మిక,పెన్షనర్ల సంపూర్ణ సహకారాన్ని అందించిన మా సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను గుర్తించుకొని 12వ వేతన కమిటీ ఏర్పాటు చేసి 30శాతం ఐఆర్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పెన్షనర్ల సంఘనాయకులు వీరభద్రగౌడ్,మోహన్,గురుస్వామి నాయుడు, నాగభూషణం, సాంబయ్య,సోమశేఖర్, బాలసుబ్రహ్మణ్యం, పురుషోత్తం, రామానాయుడు, రెడ్డమ్మ,భద్ర,నిజాం సాహెబ్,వినాయకం, సుబ్రహ్మణ్యం, మస్తాన్,జగదీష్, లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్యంశెట్టి, రెడ్డప్ప, నారాయణరెడ్డి,నజీర్ బాషా,స్వామినాథన్ తదితర 60మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

# గుప్తనిధుల ముఠా గుట్టురట్టు - ఆరు మంది అరెస్టు

## ప్రధాన సూత్రధారి వైసీపీ జిల్లాకార్యదర్శి

**పలమనేరు, పెన్ పవర్ అక్టోబర్ 12**

గుప్తనిధుల తవ్వకాలు చేపడుతూ పోలీసులకు పట్టుబడడంతో, ఆ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈమేరకు పలమనేరు, గంగవరం సి.ఐ లు మురళీమోహన్,పరుశు రాముడు మాట్లాడుతూ.. నియోజకవర్గపరిధిలోని పెద్దపంజాణి మండలం కెలవాతి గ్రామసమీప ప్రాంతాల్లో గుప్తనిధుల తవ్వకాలు దిగిన ఆరు మంది నిందితులను పోలీసులు పొంచి పట్టుకున్నారు.కాగా నిందితులు కెలవాతి గ్రామానికి చెందిన కృష్ణప్ప కుమారుడు వై. శ్రీనివాసులు(50), కృష్ణప్ప కుమారుడు సరవణ(43),లక్ష్మయ్య కుమారుడు బి.ప్రకాష్ (47),సుబ్బారెడ్డి కుమారుడు శ్రీనివాసులు రెడ్డి (34),త్యాగరాజులు కుమారుడు కే.రమేష్ (30)లను అరెస్టు చేశామని తెలిపారు. కెలవాతి గ్రామానికి చెందిన ఎర్రబల్లి శ్రీనివాసులు ప్రస్తుతం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిగా తన తమ్ముడు సరవణ కలిసి పుంగనూరుకు చెందిన పూజారి అంబికాస్వామి సూచనల మేరకు వీరపల్లి సమీపంలో పూజలు నిర్వహించి తవ్వకాలు ప్రారంభించారు.మాజీ పోలీస్ సిబ్బంది వినోద్ కుమార్ సహాయంతో జెసిబి,మెటల్ స్కానర్ మరియు మరికొందరితో కలిసి రాత్రి తవ్వకాలు




ప్రారంభించారు. తవ్వకాలపై వచ్చిన సమాచారం మేరకు పలమనేరు అర్బన్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్,రూరల్ ఇన్స్పెక్టర్ పరుశురాముడు ఆదేశాల మేరకు అర్బన్ ఎస్ఐ లోకేష్ మరియు పెద్దపంజాని పోలీస్ స్టేషన్ ఎస్ఐ.మారెప్ప నేతృత్వములో దాడులు నిర్వహించారు.ఇందులో ఒక కారు,4 బైకులను స్వాధీనం చేసుకున్నామని,నిందితుల్లో సునీల్,సంతోష్ రెడ్డి,వెంకటేష్, శ్రీనివాసులు,వినోద్ తో బాటు ఇద్దరు ముసుగు స్వాములు తదితరులు తప్పించుకొని తిరుగుతున్నారని వారిని కూడా త్వరలో పట్టుకొని అరెస్ట్ చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్





**గూడూరు, పెన్ పవర్,అక్టోబర్,12:**

ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ,గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీధర్ ఆదివారం వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. నెల్లూరు కస్తూరి దేవి గార్డెన్స్‌లో జరిగిన కేతిరెడ్డి శేష రెడ్డి కుమారుడు ఫణి కుమార్ రెడ్డి,స్నేహిత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,కుటుంబ సభ్యులను అభినందించారు. తరువాత చిట్టమూరు మండలం అరురు పంచాయతీ తమ్మిగారిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఏ ఎం సి డైరెక్టర్,ప్రస్తుత మండల కార్యదర్శి చింతలమడుగు మనోహర్ స్వర్గస్థులైన నేపథ్యంలో,వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండల అధ్యక్షులు సనా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా పాల్గొన్నారు.

# కార్మికుల శ్రేయస్సే బీజేఎంఎస్ లక్ష్యం

## -జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్






**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,12**

దేశంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని బీజేఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాటవ్ తెలిపారు. గూడూరు రెండో పట్టణంలోని బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మికుల ఉపాధి అవకాశాల పెంపు, బడి బయట పిల్లల విద్య, నిరుపేదలకు గృహాల నిర్మాణం వంటి అంశాలపై బీజేఎంఎస్ కృషి చేస్తోందని ఆయన చెప్పారు. మైనింగ్ రంగంలో ఉపాధి కోల్పోయిన కార్మికులకు సహాయం చేసేందుకు కేంద్ర స్థాయిలో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తామని తెలిపారు. జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ, బీజేఎంఎస్ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తోందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో బీజేఎంఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి బీజేఎంఎస్ నాయకులు, నూతనంగా ఎన్నికైన జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర పెద్దలను కలిసి ధన్యవాదాలు చాగణం శైలజ

**శ్రీ కాళహస్తి ,పెన్ పవర్ ,అక్టోబర్ 12**

బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి చాగణం శైలజ శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియమించిన సందర్భంగా విజయవాడ బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ కలిసి ధన్యవాదాలు తెలియజేసి, స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది.నాకు ఈ అవకాశం కల్పించిన,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ రాష్ట్ర మహిళా మోర్చా నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు.



# బాణసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి

## కందుకూరు సిఐ అన్వర్ బాషా



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 12**

కందుకూరు సర్కిల్ పరిధిలోని కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు మండలం లోని బాణాసంచా వ్యాపారస్తులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సీఐ అన్వర్ బాషా సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణాసంచావిక్రయాలు, నిల్వలు తయారీకి సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవలెను అని అన్నారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల ప్రకారం కందుకూరు సర్కిల్లోని వ్యాపారస్తులు పోలీస్ ,రెవిన్యూ, అగ్నిమాపక శాఖల అనుమతులు పొందిన తర్వాతే బాణాసంచా విక్రయాలు కొనసాగించవలెను . అనుమతులు పొందిన షాపులు జనసంచారం తక్కువగా ఉండే విశాలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలి అని అన్నారు. అగ్నిమాపక ప్రమాదాలు నివారించేందుకు ప్రతి దుకాణం వద్ద నీటి డ్రమ్ములు ,పొడి ఇసుక, అగ్నిమాపక పరికరాలు ఉంచుకోవలెను అని అన్నారు. అనుమతులు లేకుండా బాణాసంచ విక్రయించిన, నిల్వచేసిన, తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.కందుకూరు సర్కిల్ పరిధిలో ఎక్కడైనా బాణాసంచా విక్రయాలు అక్రమంగా చేసిన లేదా తయారుచేసిన లేదా నిల్వచేసిన వారిని గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు గాని లేదా 112 కు గాని సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకోబడును అని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును అని సీఐ తెలిపారు.

# ప్రజా వైద్యం... ప్రజల హక్కు









**ఉలవపాడు పెన్ పవర్ అక్టోబర్ 12**

ప్రజా వైద్యం ప్రజల హక్కు అని మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయరాదని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామపంచాయతీలో రచ్చబండ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజారోగ్య రంగాన్ని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తుందని ప్రభుత్వ వైద్య రంగాన్ని ప్రైవేటు పరం చేసి వ్యాపారమయం చేస్తుందని ప్రజా వైద్యం ప్రజల హక్కు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించిందని అన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం ప్రారంభించినారు. ప్రజలకు ఆరోగ్య భద్రత లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందని పేద ప్రజలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని కూడా అటకెక్కించి మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ తన బినామీలకు తన మనుషులకు వైద్య విద్యను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు దీన్ని వ్యతిరేకిస్తూ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతును కూడగట్టి ప్రజారోగ్య వ్యవస్థను కాపాడుకుంటామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం అమలుకావటం లేదని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అవినీతి దందాలు పెరిగిపోతున్నాయని విమర్శించారు. గుడ్లూరులో కల్తీ మద్యం,ఉలవపాడు లో పేకాట శిబిరాలు నియోజకవర్గ మొత్తం మట్టి మాఫియా,రేషన్ దందాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని వీటిలో ఎమ్మెల్యేకు వాటాలు కూడా అందుతున్నాయని అన్నారు. సారవంతమైన కరేడు భూములను మేము ఇవ్వమని రైతులు అంటుంటే పోలీస్ యాక్టును అమలు చేస్తూ రైతులను,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు లాక్కుంటున్నారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రామాయపట్నం పోర్టు పనులను పరిశీలించడానికి వచ్చిన జిల్లా నాయకులను పోనివ్వకుండా,ఈ 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులు ఏమీ లేనందున అధికార పార్టీ బండారం బయటపడిద్దని పోలీసులను ప్రయోగించి అడ్డుకున్న దుర్మార్గమైన పరిస్థితి నియోజకవర్గంలో ఉందని అన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండ చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నియోజకవర్గంలో 70 వేల పై చిలుకు సంతకాలను ప్రజల వద్ద నుండి గ్రామస్థాయి నుంచి సేకరించనున్నామని అన్నారు. వీటిని జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి సమక్షంలో జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా గవర్నర్ కు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్య,వైద్యంపై జగన్మోహన్ రెడ్డి పేద వర్గాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక మెడికల్ కాలేజీలను పప్పు బెల్లాల్లాగా అమ్ముతుందని అన్నారు. నియోజకవర్గంలో బుర్రా మధుసూదన యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ, పట్టణ, మండల, డివిజన్ లలో ప్రజల వద్దకు వెళ్లి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించి కూటమి ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను గవర్నర్ కు తెలియ జేయనున్నామని అన్నారు. ప్రైవేటీకరణ ఆగే వరకు ఈ సంతకాల ఉద్యమతో పాటు వివిధ విధాలుగా ప్రజా నిరసనను తెలియజేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, మండల,పట్టణ, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.తోకల కొండయ్య, గణేష్ గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, కె. సాంబ శివరాజు, బిల్లా రమణయ్య, అమ్మనబ్రోలు వెంగళరావు, పి.అమర్నాథరెడ్డి,నవీన్ యాదవ్, కోటు కోటయ్య, బిల్లా రమణయ్య, ఈదర రమేష్, వెంకట్రావు, కాపులూరి మధు, ఉచ్చులూరి రవీంద్ర, పాశం కొండయ్య,షేక్ రఫీ, దగ్గుమాటి కోటయ్య, తలపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, షేక్ దస్తగిరి భాష,షేక్ రహీం, కోటు కోటిలింగం, రాష్ట్ర వైఎస్ఆర్టిఎఫ్ వ్యవస్థాపకులు కేశవరపు జాలి రెడ్డి, తోట మల్లికార్జున,కోటు కోటయ్య జమ్ము మాధవ, రవీంద్రారెడ్డి రామకృష్ణ కోటీ, సయ్యద్ పజిల్, సయ్యద్ దస్తగిరి, ప్రళయకావే రాంబాబు, జంపని అనురాధ,జనార్దన్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి, శ్రీను ,లేళ్లపల్లి చంద్రశేఖర్ ,మాధవ ,రాజు ,మెండా కోటేశ్వర రావు ,తిరుపాలు ,ప్రకాశం వీరేపల్లి, కాకర్లపూడి రామకృష్ణంరాజు మాజీ సర్పంచ్ పొట్టేళ్లమాధవి, వత్సవాయి రమేష్ వర్మ, లకంరాజు శ్రీనివాసరాజు,లకం రాజు మురళి,కృష్ణంరాజు ,గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పొట్టేళ్ల మాల్యాద్రి, తీట్ల మాలకొండయ్య ,కావూరి మోషే ,నల్లగంగు మాల్యాద్రి ,దార్ల ధనంజయ ,గొల్లపూడి మధు ,దగ్గుమాటి ముసలయ్య ,తెల్లపాటి వెంకటేశ్వర్లు,మర్లపాటి సుమన్, ఎండ్లూరి పవన్ ,పోట్లూరి సూర్యనారాయణ ,మల్లవరపు శ్రీను, వరదయ్య, అక్కయ్య ,ప్రసాద్,సాయి, శ్రీను సీతారావమ్మ, పోలమ్మ, అంకమ్మ,చెంచులక్ష్మి ల తో అధిక సంఖ్యలో మహిళలు,యువకులు పాల్గొన్నారు. అనంతరం కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తూ బుర్రా మధుసూదన్ యాదవ్ తొలి సంతకం చేశారు.

# జర్నలిస్టు రమణయ్యకు రజక సంఘ సన్మానం



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 12**

సీనియర్ జర్నలిస్టు వార్త రిపోర్టర్ కామేపల్లి రమణయ్యను ఆదివారం కందుకూరులో రజక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రజకపాలెం రామాలయ ప్రాంగణంలో రజక ఉద్యోగుల సంఘ సమావేశం ఆదివారం నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షుడు కొచ్చర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పొగాకు బోర్డు విశ్రాంత ఉద్యోగి భీమవరపు బుచ్చయ్య,ఉపాధ్యాయ సంఘం రాష్ట్రనేత కండ్లగుంట మోహన్ రావులు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు రమణయ్య సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ మేరకు ఇటీవల వార్త యాజమాన్యం నెల్లూరులో ధ్రువీకరించి సన్మానించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. తదుపరి జర్నలిస్టు రమణయ్యను రజక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశ అనంతరం సంఘ అభివృద్ధి పునర్నిర్మాణము తదితర అంశాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు యల్లమందయ్య, భీమవరపు వెంకటేశ్వర్లు, కొచ్చర్ల మాల్యాద్రి, కొచ్చర్ల రవి, పి బాలకృష్ణ, కండ్లగుంట శ్రీనివాసులు, లెక్చరర్ బాబురావు, కొచ్చర్ల మాలకొండయ్య,విశ్రాంత ఉద్యోగులు కొచ్చర్ల శ్రీనివాసులు పోలిచెర్ల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ఎక్కిన ఓగూరు సర్పంచ్ సుబ్బారావు

**సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఇంటూరి**

**ఓగూరు ప్రజలు ఆదరాభిమానాలు మర్చిపోలేను వారి రుణం తీర్చుకుంటా -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 12**

కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం పర్యటించారు. ఎమ్మెల్యే ఇంటూరి కి ఆ గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. కుల మతాలకు అతీతంగా గ్రామ ప్రజలు భారీగా కదిలివచ్చి గతంలో ఏ నేతకు అందించని అపూర్వమైన స్వాగతం ఎమ్మెల్యే ఇంటూరికి అందించారు. మేళ తాళాలు, బ్యాండ్ మేళాలు, డీజే, తప్పెట్ల మోతల నడుమ గుర్రంపై ఎమ్మెల్యేని ఊరేగిస్తూ గ్రామంలోకి తీసుకువెళ్లారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, పలు శంకుస్థాపనల శిలాఫలకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అక్కడే ఏర్పాటుచేసిన సమావేశ సభలో ఆ గ్రామ ప్రస్తుత వైసీపీ సర్పంచ్ యనమద్రి సుబ్బారావు తన అనుచరులతో భారీగా చల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన గ్రామ సర్పంచ్ సుబ్బారావు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇంటూరి నాగేశ్వరరావు లాంటి నాయకుడిని చూడలేదని సభాముఖంగా తెలియజేశారు. కచ్చితంగా మాట్లాడటం, కమిట్మెంట్ గా పనిచేయడం ఆయనలో చూసానని ఎమ్మెల్యేని ఉద్దేశించి చెప్పారు. గ్రామ అభివృద్ధి తోపాటు గ్రామంలోని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనే లక్ష్యంతో టిడిపిలో చేరినట్టు సుబ్బారావు తెలిపారు. సుబ్బారావు తో పాటు మరో పద కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతం కోసం పాత, కొత్త నాయకులు కలిసి సమన్వయంగా ముందుకెళ్లాలని సూచించారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓగూరు ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు జీవితంలో మర్చిపోలేనని అన్నారు. గత ఎన్నికల్లో ఈ గ్రామ ప్రజలు టిడిపి గెలుపుకు పూర్తి స్థాయిలో కృషి చేశారని గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గంలో ఓగూరు గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అవసరమైన మౌళిక సదుపాయాలు ప్రభుత్వం నుండి సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

# హర్యానా దళిత ఐపీఎస్ అధికారి పునర్ కుమార్ ఆత్మహత్య

**దేశంలోని వివక్షాత్మక వాస్తవాలను అద్దం పట్టిన సంఘటన**

**ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 12:**

హర్యానాకు చెందిన దళిత ఐపీఎస్ అధికారి వై. పునర్ కుమార్ ఆత్మహత్య దేశంలో కొనసాగుతున్న సామాజిక వివక్ష, అసమానతలకు ప్రతిబింబమని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు పేర్కొన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పరామర్శించిన తర్వాత చేసిన వ్యాఖ్యలను గమనిస్తే ఒక ఐపీఎస్ అధికారి కే ఇంత వివక్ష ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి అని మహేశ్వరరావు అన్నారు.పునర్ కుమార్ మరణ వాంగ్మూలం గమనిస్తే, ఆయన చేసిన తప్పు గుడిలోకి వెళ్లడమే. గుడిలోకి ప్రవేశించినందుకే ఉన్నతాధికారులు ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి గుడిలోకి ప్రవేశించి ధర్మాన్ని మంటగలిపాడు అన్న కక్షతో, దళిత ఐపీఎస్ అధికారులపై వివక్ష చూపారని, విధుల్లో అవమానాలు, ఇబ్బందులు కలిగించారని, ఆ ఒత్తిడిని తట్టుకోలేక ఆయన ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సంఘటనపై బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. “భిన్న సంస్కృతులు, భిన్న మతాలను దాటి కలిసి బతికే తత్వంతో దేశం నిర్మించబడింది. వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలన్న ఆశయంతో భారత రాజ్యాంగం రూపొందించబడింది. కానీ ఆ రాజ్యాంగాన్ని పక్కనబెట్టి ‘సనాతన ధర్మం’ పేరుతో కులతత్వాన్ని ప్రోత్సహించే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఒక దళితుడు హిందూ దేవాలయంలోకి వెళ్లడం నేరమా?” అని ప్రశ్నించారు.దేశంలో కుల వివక్షను తగ్గించాల్సిన బదులు బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య ద్వేషాన్ని రగిలించేలా మాట్లాడడం దురదృష్టకరమని ఆయన అన్నారు.ఈ దేశానికి పట్టిన క్యాన్సర్ కులతత్వం. ఆ క్యాన్సర్ నయం కావాలంటే ప్రజల మనసుల్లో మార్పు రావాలి. తోటి వ్యక్తుల పట్ల గౌరవం, ప్రేమ పెంపొందించడమే నిజమైన ధర్మం. భారత రాజ్యాంగమే ఆ నూతన ధర్మం అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా ఇప్పటికీ గ్రామాల్లో దళితులకు గుడుల్లో ప్రవేశం నిరాకరించే పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. టిటిడి నిర్మించబోయే కొత్త దేవాలయాలు దళితవాడల్లో కాకుండా అందరికీ కలిపి నిర్మించాలి. అందరినీ ఆ గుడుల సభ్యులుగా చేయాలి. అప్పుడు మాత్రమే కులతత్వం తగ్గి సమానత్వం, సహజీవన తత్వం బలపడుతుంది. దళితవాడల్లో గుడులు కట్టడం అంటే వివక్షను కొనసాగించడమే అని మహేశ్వరరావు పేర్కొన్నారు.



# కార్తికేయ ఫ్యూయల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన చైర్మన్ సత్య

**టంగుటూరు పెన్ పవర్, అక్టోబర్ 12:**

జరుగుమల్లి మండలం, కామెపల్లిగ్రామంలో కార్తికేయ ఫ్యూయల్ ఫీలింగ్ స్టేషన్ ను రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రారంభించారు. ముందుగా చైర్మన్ సత్యాను పెదబాబు సాల్వతో సన్మానించి, ఆహ్వానించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని, సత్య స్వయంగా పెట్రోల్ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోటు పద్మావతి, జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవిచంద్ర, టంగుటూరు మండల అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

